నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 16 నవంబర్ 2024 | పేజీలు 8

మధ్యాహ్నం భోజనంతో..

## విద్యార్థుల ఇబ్బందులు



జలదంకి పంచాయతీలోని నెహ్రూనగర్ కాలనీలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సమస్యలకు లోగిల్లుగా మారింది. కనీస వసతులు కరువవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వివరాలు 2లో

హర హర మహదేవ..

# శంభో శంకర..

- మార్మోగిన శివ నామస్మరణ
- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు
- కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్న భక్తులు





నెల్లూరు, మేజర్‌న్యూస్ :

నెల్లూరులోని పలు ప్రాంతాల్లో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. తెల్లవారు జాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. దీంతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచి శివాలయాల్లో మహాన్యాసం, ఏకాదశ రుద్రాభిషేకంతో పూజలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసంలో చేసే స్నానం, జపం, తపస్సు, దాన ధర్మాలు, ఉపవాసాలు అనంత పుణ్యఫలాలను ఇస్తాయని కార్తీక పురాణం చెబుతోంది. అందుకే ఈ ఏడాదంతా ఎలా ఉన్నా.. ఆ స్వామిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ మాసమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉంటుంది. పూజలు, అన్నదానం, ఈ మాసంలో ఉపవాసాలు చేసిన వారికి పుణ్య ఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా దీపారాధన శ్రేష్టమని, దీన్ని నైవేద్యంగా పెట్టడం వల్ల సర్వపాపాలు తొలగిపోయి మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల్లో విశ్వాసం ఉంది. కార్తీక పౌర్ణమి రోజున హరుడు త్రిపురాసురుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దీనికి గుర్తుగా శుక్రవారం తులసిచెట్టు 2లో









# ఆ రోడ్డంటే.. హడల్ !

చవటపాలెం గ్రామస్తుల ఆవేదన



విడవలూరు, మేజర్‌న్యూస్ :

మండలంలోని పార్లపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న చవటపాలెం గ్రామస్తులు తమ రోడ్డు పేరు వింటేనే హడలి పోతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామం నుంచి మండల కేంద్రానికి దాదాపు 5 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. అందులో తమ గ్రామంలో నుంచి పంచాయతీ కేంద్రమైన పార్లపల్లికి ఒక కిలోమీటర్ రోడ్డు ఉంటుందని, అలాగే తమ గ్రామం నుంచి అల్లూరు రోడ్డుకి మరో కిలోమీటర్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ రెండు కిలోమీటర్లు రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారిందని వాపోయారు. తమ గ్రామం నుంచి విద్యార్థులు, స్థానికులు విద్య కోసం, వ్యాపారాలు కోసం, ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారని పేర్కొన్నారు. తమ గ్రామం నుంచి ఇటు అల్లూరు రోడ్డుకు రావాలన్నా.. అటు పంచాయతీ కేంద్రమైన పార్లపల్లికి పోవాలన్నా.. కిలోమీటర్ రోడ్డు దాటేందుకు 20 నిమిషాలు పడుతుందని ఆవేదన చెందారు. ఇటీవల గత 3 రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షం కారణంగా తమ రోడ్డు మరింత అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నడిచి వెళ్లాలన్న నరకం కనిపిస్తుందని వాపోయారు. ఈ విషయాన్ని గతంలోనే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ప్రస్తుతం తమ రోడ్డు మరింత దారుణంగా మారిందని, ఈ విషయంపై అధికారులు త్వరగా స్పందించి తమ గ్రామానికి రోడ్డు మార్గాన్ని వేయాలని స్థానిక ప్రజలు కోరారు.

మహిమలూరులో

# కలెక్టర్ ఆనంద్ పర్యటన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటించారు. ఈ గ్రామానికి చెందిన కేంద్ర రక్షణశాఖామంత్రి సాంకేతిక సలహాదారు, డీఆర్‌డీఓ మాజీ చైర్మెన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి ఆహ్వానం మేరకు కలెక్టర్ ఆనంద్ మహిమలూరులో పర్యటించారు. సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కలెక్టర్ ఆనంద్‌కు ఘనస్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో -మిగతా 2లో

# మధ్యాహ్నం భోజనంతో విద్యార్థుల ఇబ్బందులు





**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి పంచాయతీ లోని నెహ్రూ నగర్ కాలనీలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సమస్యలకు లోగిల్లుగా మారింది. కనీస వసతులు కరువవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా చెరువులను తలపించేలా నీరు.. మరుగుదొడ్లు ఉన్నప్పటికీ నిరుపయోగంగా మారాయి. మధ్యాహ్న భోజనం వండేందుకు కిచెను షెడ్లు కరువు అవడంతో అపరిశుభ్ర వాతావరణంలో వంట చేస్తున్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన సరస్వతి నిలయాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. జలదంకి పంచాయతీలోని టెంకవారిపాలెం, నెహ్రు నగర్ కాలనీ, అప్పారావు తోట, గమల్లపాలెం, కమ్మ పాలెం గ్రామాలలో పాఠశాలలు చిన్నపాటి వర్షానికి పాఠశాలలంతా ఉరుస్తుండటంతోపాటు శిథిలావస్థ దశలోనే కొనసాగుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో అయితే పాఠశాలలో సామాగ్రి లేకపోవడంతో విద్యార్థులు నేల మీదే కూర్చొని చదువుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఫర్నిచర్ కొరవతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్నామని ఉపాధ్యాయులు చెప్తున్నప్పటికీ, అవి మాటలుగానే మిగిలిపోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నెహ్రూనగర్ పాఠశాల ప్రాంగణం అంతా నిండిపోవడంతో అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేరే గతంత్యరం లేక ఆ నిలిచిన మురికినీటిలో ఇటుకలు, నాపరాళ్ళు పేర్చుకొని వాటిపై నుంచి తరగతి గదిలోకి వెలుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బిర్సాముండా జీవితం గిరిజనుల పోరాట పటిమకు నిదర్శనం






## మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బిర్సా ముండా జయంతి సందర్భంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా మేయర్ స్రవంతి జయవర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ.. బిర్సా ముండా అనేది కేవలం ఒక పేరు కాదు, ఒక ఉద్యమ స్ఫూర్తి అని.. 23 ఏళ్ళ వయస్సులోనే బ్రిటిషర్లపై యుద్ధం ప్రకటించి మిలినేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించిన గొప్ప వీరుడు బిర్సాముండా అని, ఆ రోజుల్లో చాలా మంది గిరిజనుల్ని స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఆకర్షితులైయ్యే విధంగా ప్రోత్సహించి, వారిని ఉద్యమ బాట పట్టించిన మహా నాయకుడు, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ వారిపై పోరాటం చేయడమే కాక, చివరికి విష ప్రయోగానికి గురై తన ప్రాణాలను సైతం దేశం కోసం అర్పించిన పోరాట యోధులు బీర్సా ముండా, వారి గౌరవార్థం పార్లమెంట్ సెంట్రల్ హల్‌లో బిర్సా ముండా చిత్రపటం ఉందంటే అది వారి పోరాట పటిమకు నిదర్శమని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ పరిమళ, ఏపీఓ జోత్స్న, శారదా, శాంతి, గిరిజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో రోడ్డు విస్తరణ గ్రహణం తొలిగేదెన్నటికో

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారి కొంత మేరకు విస్తరణ పనులు నిలిచిపోయి ఒకటి కాదు, రెండుకాదు తొమ్మిదేళ్ళవుతున్నా ఎవరూ పట్టించకోవడం లేదని, ఇంకా గ్రహణం వీడడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయమై ఎన్నిదపాలుగా ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తెస్తున్నా ఎవరూ స్పందించడం లేదు. ప్రధానమైన పట్టణంలోని మెయిన్‌రోడ్డు విస్తరణ ఆగిపోగా ఇంతటి నిర్లక్ష్యమా అని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో కొందరు రోడ్డు కిరువైపులా ఉన్న గదుల యజమానులు అభ్యంతరం పెట్టడం, కోర్డులో స్టేపొందడం తదితర కారణాలతో పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటరు నుండి ఆర్టీసీ డిపోవరకు రహదారి విస్తరణ, డివైడర్లు, సెంట్రల్‌ల్కెటింగ్ పనులు నిలిచిపోయాయి. అయితే కోర్డు పెండిరగ్‌లు కూడా పరిష్కారం కాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయనందున పనులు పున:ప్రారంభం కావడం లేదని తెలుస్తోంది. 2012లో ఆనం రామనారాయణరెడ్డి ఉమ్మడి రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ఉన్నసమయంలో ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించారు. అందులో భాగంగా నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం నుండి పట్టణంలోని సోమశిల రోడ్డు వరకు ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో, అక్కడనుండి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయభవనం వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిధులు వెచ్చించి రోడ్డును విస్తరించి డివైడర్లు, సెంట్రల్‌ల్కెటింగ్ ఏర్పాటు చేశారు. అప్పట్లో రామనారాయణరెడ్డి అధికారులు, భవనాల యజమానులతో చర్చించి 30అడుగులుగా నిర్ణయించారు. అక్కడేమో సమ్మతి తెలిపిన కొందరు ఈనిర్ణయంపై కోర్టులో స్టేపొందారు. దాంతో అక్కడ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. 2013లో ఈపనులు జరుగగా ఆర్టీసీ డిపోనుండి సోమశిల రోడ్డు సెంటరు వరకు పనులు జరగకుండా నిలిచిపోయాయి. అక్కడ నుండి నిధులు మంజూరు కాలేదు. ఈలోగా రోడ్డు గుంటలమయమై జనాలు, వాహనకారులు నానా అవస్థలు పడసాగగా ఆర్‌అండ్‌బి అధికారులుతాత్కాలికంగా తారురోడ్డు వేశారు. మరి ఈరోడ్డుకు పట్టిన గ్రహణం వీడాలంటే మంత్రి మేకపాటి గౌతంరెడ్డి దృష్టి సారిస్తే ఆఘమేఘాలమీద కాగలదని సర్వత్రా అభిప్రాయపడినా ఫలించలేదు. గౌతంరెడ్డి మృతిచెందడంతో ఆయన రాజకీయవారసుడుగా విచ్చేసిన మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టి సారించలేదు. కాగా గతంలో ఈరోడ్డు విస్తరణకు కృషిచేసిన ఆనం ఈదపా ఇక్కడే ఎమ్మెల్యేగా విజయంసాధించి మంత్రివర్గంలో చోటు దక్కించుకొని కొనసాగుతున్నారు. ఈరోడ్డు విస్తరణకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. ఈమేరకు అధికారులతో కూడా చర్చించారు. ఇక అధికారులు కార్యక్రమం వేగవంతం చేయాలని సర్వత్రా కోరుతున్నారు.

# హర హర మహాదేవ.. శంభో శంకర..



(మొదటి పేజీ తరువాయి)

వద్ద మహిళలు 365 వత్తులను నూనెతో వెలిగిస్తారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో తలంటు స్నానం చేసి పూజలు చేసి ఆలయాలను సందర్శిస్తారు. శివుని ఆరాధించే భక్తులు ఉపవాస దీక్షలు చేసి ప్రదోషకాలంలో స్వామికి అభిషేకం చేసి మారేడు దళాలతో పూజిస్తారు. భక్తులు విశేషంగా కోటి ఒత్తులతో దీపాలు వెలిగించి "ఓం నమశ్శివాయ" అంటూ శివ నామస్మరణతో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి దీపాలు వెలిగించారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసి దీపాలను వెలిగించి, టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. శివనామ స్మరణలతో ఆలయం మారుమోగింది. ఆలయ ప్రాంగణమంతా భక్తులు పూజలు చేసి దీపాలు వెలిగించారు. దీపోత్సవంతో ఆలయ ప్రాంగణాలంతా కళకళలాడాయి.

# మహిమలూరులో కలెక్టర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)



సతీష్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్‌లు ముమ్మరంగా పర్యటించారు. గ్రామంలోని అన్ని ఆలయాల్లో కలెక్టర్ ఆనంద్, సతీష్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజాసమస్యలను సతీష్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్తులు కూడా సమస్యలను సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వివరిం చారు. అన్నింటిని పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం మర్రిపాడు మండలం ఖాన్ సాహెబ్‌పేట గ్రామంలో వాటర్ ప్లాంటును కలెక్టర్ ఆనంద్, సతీష్‌రె డ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఆత్మకూరు తహసిల్దారు వి.సుధీర్‌బాబు, టీడీపీ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రితో

# ఢిల్లీలో భేటీ అయిన సీఎం చంద్రబాబు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ఎంపీలతో భేటీ అయ్యారు. శుక్రవారం ఢిల్లీ పర్యటన భాగంగా ఢిల్లీలోని సీఎం రెసిడెన్సిలో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జరిగిన భేటీలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, ఎంపీలతో భేటీ అయిన సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై వారితో చర్చించారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లో వ్యవహరించాల్సిన తీరు, పార్టీ బలోపేతంపై మాట్లాడారు.

# గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి ఎంపీడీవో శ్రీహరి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులకు, ఎంపీటీసీలకు, మండల స్థాయి అధికారులకు, కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, వివోఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో శ్రీహరి పంచాయతీలకు వచ్చే 15 ఆర్థిక సంఘం నిధులను, సాధారణ నిధులను, జలజీవన్, మిషన్ నిధులు, ఎంజిఎన్ఆర్జిఎస్ నిధులు ఇతర ప్రభుత్వాలు విభాగాల ద్వారా వచ్చే నిధులు కలిపి గ్రామ అభివృద్ధికి ఎలాంటి ప్రణాళిక చేయాలి అనేదానిపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. వచ్చే నిధులు ఎక్కడ దుర్వినియోగం కాకుండా వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే దేశం స్వరాజ్యంగా మారుతుందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి నారాయణరెడ్డి, వ్యవసాయ అధికారి సురేంద్రారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి దిలీప్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చినుకుపడితే చిత్తడే..



- రోడ్లన్నీ జలమయం
- సైడ్ కాలువలే కనిపించడం లేదు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కీలక వ్యాపార ప్రాంతాలైన చిన్న బజారు ఆచారి వీధి కాపు వీధి తిప్పరాజు వారి వీధి లలో ఎక్కడ కూడా సైడ్ కాలువలు కనిపించడం లేదు మొత్తం పూడ్చి కట్టడాలు చేసి వ్యాపారాలు చేస్తున్నారు. నెల్లూరు నగర పాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ వారికీ ఏమి పట్టదు కేవలం కాసులు ఇస్తే చాలు ఏదైనా కట్టుకోవచ్చు ఎంత మంది నాయకులు వచ్చిన అధికారులు వచ్చిన టౌన్ ప్లానింగ్‌లో కొందరు దురాశ వల్ల నగర పరిస్థితి ఇలా తయ్యారు అయిందని విమర్శలు ప్రజలనుంచి వస్తున్నాయి.

# వివిధ గ్రామాల రాకపోకలకు అంతరాయం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నాయి. దీంతో జలదంకి నుంచి గట్టుపల్లి, గోపన్నపాలెం అన్నవరం, తిమ్మసముద్రంగ్రా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారిపై వర్షపు నీరు ప్రవహిస్తు ఉండటంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు పొందేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుందని వంతెనలు నిర్మించలేకపోవడంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై వంతెనలు నిర్మించాలని గ్రామాలకు ఇబ్బందులు లేకుండా రహదారి సదుపాయం కల్పించాలని అనేకమార్లు అధికారులకు తెలిపిన ఫలితం లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# హైందవ శంఖారావంను జయప్రదం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జనవరి 5వ తేదీన విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయ వాడలో నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రాంత సహ కార్యదర్శి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో వెలుబడిన సమాచారం హిందువులను ఆందోళనకు గురి చేసిందన్నారు. ఆలయాల నిర్వహణలో హైందవేతరులను నియమించి హిందువుల విశ్వాసాలతో ఆటలాడుకునే ధోరణి అనేక ఆలయాల నిర్వహణలో కనపడుతోందన్నారు. ఆలయాల స్వయంప్రతిపత్తి, సమాజ రక్షణ కోసం నిర్వహించే ఈ బహిరంగసభను ప్రతిఒక్కరు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి జిల్లా అధ్యక్షుడు ఉప్పులూరి కొండప్ప, ఈగ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి : ఎస్ఐ సైదులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** వ్యాపార సముదాయాలు నిర్వహించుకునే వారు తమ షాపుల, వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ ఏ.సైదులు, పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు తప్పనిసరిగా ప్రతి షాపు ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏవైనా అనుకోని సంఘటనలు షాపుల, వద్ద జరిగినా అందులో రికార్డు అవుతాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు వల్ల నేరాలు నియంత్రణ తేలిగ్గా చేయవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక దుకాణదారులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా..

## జొన్నవాడ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసిన శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. శుక్రవారం ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసి దీపాలను వెలిగించి, టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకు న్నారు. దీంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కార్తీక మాసంలో ఉపవాసం ఉంటూ, దీక్షతో ప్రతిరోజు దీపాలను వెలిగిస్తే సకల బాధలు దోషాలు పోయి, సుఖ సంతోషాలు లభిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను చేశారు.

## హత్య కేసులో ముద్దాయిని అరెస్టు వివరాలు వెల్లడించిన కావలి డీఎస్పీ శ్రీధర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీ పరిధి లో జరిగిన హత్య కేసులో పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తనుకు ఈ హత్య కేసులో ప్రమే ఉన్నట్లుగా సమాచారం. ఈ హత్య కేసు విషయంపై శుక్రవారం కావలి డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి ముద్దాయి వివరాలను వెల్లడించారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. అనంతరం కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటర్ల అభ్యంతరాలను సత్వరమే పరిష్కరించాలి

- మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వార్డుల పరిధిలో వేసవికాలంలో వెరిఫికేషన్‌లో 20205 కావలి పురపాలక సంఘం వారు బాలకృష్ణరెడ్డి నగర్ ప్రాంతంలోని పలు పోలింగ్ బూత్ లెవెల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి పలు పోలింగ్ బూత్ లెవెల్ అధికారులతో ప్రచురించబడిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌కు సంబంధించి ప్రజల నుండి ఎటువంటి అభ్యంతరములు వచ్చినచో వాటిని సత్వరమే పరిష్కరించవలసిందిగా క్రింది సిబ్బందికి ఎటువంటి అవకతవకలు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ వేలం పాట

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెం గాంధీనగర్ రోడ్‌లోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ గోడౌన్ వద్ద వివిధ పరికరాలను ఉన్నవి ఉన్నట్లుగా బహిరంగంగా వేలం వేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ డిపో మేనేజర్ ఆయేషా బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీ నగర్‌లోని గోడౌన్ వద్ద 171 ఫ్రీజర్లు, 160 బ్యాటరీ, ఇన్వర్టర్లు, 165 క్యాష్ బాక్సులు, 324 స్కానర్లు, 165 కౌంటింగ్ మిషన్లు బహిరంగంగా వేలం వేయనున్నట్లు ఆమె చెప్పారు. పూర్తి వివరాలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ డిపో కార్యాలయం నందు సంప్రదించాలని ఆమె చెప్పారు.

# గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ జీపీడీపీ శిక్షణ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ (జీపీడీపీ) 2025-26కు బ్యాచ్-2కి సంబం దించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల్ లెవెల్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఓ ప్రెసిడెంట్స్, ఇతర సిబ్బందికి శుక్రవారం అనగా తేది 15.11.2024 జరిగిన శిక్షణ కార్యక్రమం 2025-26 అభివృద్ధి ప్రణాళికలు ముందుగా తయారు చేసి ప్రభుత్వ నిధులు ఒక క్రమబద్ధంగా వినియోగించి ప్రజల భాగస్వామ్యాలతో గ్రామం, మండల స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్లు సహకారంతో ఈ ప్రణాళికలను ఆదర్శ వంతంగా తయారు చేయాలనే సంకల్పంతో ఈ శిక్షణ జరిగినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమమునకు మండల అధ్యక్షులు బి.విజయ్ కుమార్ ఎంపీటీసీలు సర్పంచులు, మండల్ లెవెల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులు, విఓ ప్రెసిడెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు హాజరైనారు.

# వైద్యుడి ఫిర్యాదుపై ప్రత్యేక బృందం విచారణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక వైద్య బృందం వైద్యశాలలో వైద్యులు, సిబ్బందిపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జీజీహెచ్ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, హెచ్వడీ నరేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ మస్తాన భాషా, అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ ఏడుకొండలు. ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రసన్నకుమార్లు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయగిరి సీహెచ్సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యుడు ఠాగూర్ వైద్యశాలపై పలు అభియోగాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాము వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది, హెచ్ఎస్ నిధుల వినియోగం, యంత్రాల కొనుగోలు తదితర వాటిపై విచారణ చేపట్టామన్నారు. విచారణలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీవో అనీషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాశినాయనగడ్డ సమీపంలో మోటార్ బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. కుర్రపల్లి గ్రామానికి చెందిన కల్లూరి కృష్ణారెడ్డి తన మోటార్ బైక్ పై కాశినాయనగడ్డకు వెళుతున్నాడు. వర్షం కురవడంతో వంతెనకు సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించక మోటార్బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్ర గాయామైంది. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గండిపాళెం మార్గంలో గల పాల డైయిరీ సమీపంలో నిర్వహిస్తున్న పేకాటస్థావరంపై గురువారం రాత్రి దాడులు నిర్వహించినట్లు సీఐ ఎన్.వెంకటరావు, ఎస్ఐ కె.ఇం ద్రసేనారెడ్డిలు శుక్రవారం తెలిపారు. ఈ దాడుల్లో ఎనిమిది మంది పేకాట రాయుళ్లతోపాటు రూ.4వేల నగదు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపర్చినట్లు వారు తెలిపారు.

హర హర మహాదేవ శంభోశంకర..

# శివోహం శివోహం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా నెల్లూరు మూలాపేటలో నీ శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో జనసందోహం. భక్తులతో కిక్కిరిసిన ఆలయం. శివనామస్మరణతో మారుమ్రోగింది. పౌర్ణమి నాడు కార్తీక దీపం పెట్టడానికి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయం మొత్తం దీప కాంతులతో వెలిగిపోయింది. భక్తులు దీపం వెలిగించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు ఆరగించి తరించారు. ఆలయంలో భక్తులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా దేవాలయ కార్యనిర్వాహణ అధికారి జె.శ్రీనివాసరావు మరియు ఆలయ సిబ్బంది తీవ్రంగా శ్రమించినారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవస్థానం లో ఆకాసదీప దర్శనం చేసుకుని తరించారు.



## సచివాలయ ఉద్యోగులకు తాఖీదులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో బయోమెట్రిక్ హాజరు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోపాటు విధులకు సక్రమంగా హాజరు కాని 11 మంది సచివాలయ ఉద్యోగులకు తాఖీదులు జారీ చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో అప్పాజీ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీ.చెరువుపల్లి, శకునాలపల్లి సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జీ.రమేష్ ఎన్.శ్రీకాంత్, ఉదయగిరి-3లో వెటర్నరీ అసిస్టెంట్ పీ.అభినాష్, వెంగళరావునగర్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్, వీఆర్వో జీ.అనిల్ కుమార్, పీ.పెంచలయ్యలో గత కొన్ని రోజులుగా విధులకు హాజరు కావడంలేదన్నారు. అలాగే బండగానిపల్లి సచివాలయంలో మహిళా పోలీసు, వీఆర్వో ఎన్. షబీయా, షేక్ అంజాద్, అప్పసముద్రంలో ఏఎన్ఎం పీ.పద్మావతి, కృష్ణంపల్లిలో వెల్ఫేర్ అసిస్టెంట్ నరేంద్ర, జీ.చెరువుపల్లిలో వెటర్నరీ అసిస్టెంట్ సయ్యద్ సల్మాన్, నేలటూరులో ఇంజనీరింగ్ అసిస్టెంట్ జీ.గోపీలు బయోమె ట్రిక్ హాజరు ఆలస్యంగా వేస్తున్నారన్నారు. సదరు ఉద్యోగులు 3రోజుల్లోపు వివరణ ఇవ్వాలని, లేదంటే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## రికార్డు రూమును పరిశీలించిన ఆర్డీఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డుల రూమును కావలి ఆర్డీఓ వంశీకృష్ణ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ తనిఖీలలో భాగంగా వింజమూరు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగిందని అనంతరం రికార్డుల గదిని పరిశీలించామని తెలిపారు. ఈయన వెంట తహసిల్దార్ చంద్రశేఖర్, వీఆర్వోలు ఉన్నారు.

## శివ నామ స్మరణతో మారుమోగిన శివాలయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మండలంలోని శివాలయాలు భక్తులతో శివనామస్మరణలతో మార్మోగాయి. పట్టణంలోని పార్వతీపర మేశ్వరాలయం తోపాటు మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీఅదవి పేరంటాలమ్మ ఆలయం, గండిపాళెం జలాశయం వద్ద వెలసి ఉన్న శ్రీసిద్దే శ్వరస్వామి. కాశినాయనగడ్డ, అప్పసముద్రం, లింగాలదొనక్షేత్రం, జీ.అయ్య వారిపల్లి, ఆర్లపడియ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో అర్చకులు స్వామి వార్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అలంకరణలు చేపట్టారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలసి మొక్కులు తీర్చుకొన్నారు. పలుచోట్ల నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ

# ప్రైవేట్ ట్రావెల్ డ్రైవర్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన ఎస్సై సైదులు, పాకుకు గురయ్యారు. 35మంది ప్రయాణికులతో బయలుదేరిన వి.కావేరి అనే ప్రైవేట్ ట్రావెల్ బస్సును మద్దు రాఘవేంద్ర, అనే డ్రైవర్ మద్యం తాగి నడుపుతూ పట్టుబడ్డడని ఎస్ఐ ఏ.సైదులు, తెలిపారు. డ్రైవర్‌పై మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసామని తెలిపారు. అలాగే ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. వాహనాదారులు ట్రాఫిక్ నిబధనలు ఉల్లగించి వాహనాలు నడిపితే చట్టరిత్య చర్యలు తప్పవని అన్నారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాడవాడలా కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు





పండుగ వాతావరణాన్ని తలపించిన కావలి నియోజకవర్గం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు కావలి నియోజకవర్గంలో పండుగ వాతావరణం లాగా నిర్వహించారు. మొదటిగా వారి అభిమానులు కావలి ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని అనంతరం ఐకాన్ సెల్ఫీ పాయింట్ వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. అలాగే బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లో కూడా ఎమ్మెల్యే జన్మదినాన్ని నిర్వహించారు. అనంతరం జనసేన బిజెపి, టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక 'రోల్ మోడల్' గా ఉంచాలని ఉద్దేశంతో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న ఆలోచనలు గొప్పవని గత ఎంతోమంది ఎమ్మెల్యేలు, మంత్రులు రావడం గెలవడం పోవడం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిన మంచి పనులు అభివృద్ధి ఏమీ లేదని వారు తెలిపారు. అలాగే 2024 పత్రిక ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపు పొందారని నాడు మాట ఇచ్చి నేడు ప్రతి విషయంలోనూ కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదవులు నడిపిస్తుండడం విశేషం. అంతేకాకుండా అండర్ పాస్ బ్రిడ్జి, తుమ్మలపెంట రోడ్డు, ముసునూరు రోడ్డు అలాగే ఇంకా ఇలాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గత వైసిపి ప్రభుత్వ కాలంలో కావలి మున్సిపాలిటీ మురికితో చెత్తతో కాలువలు నిండి పోయినప్పుడు, త్వరితగతిన మున్సిపాలిటీకి 74లక్షల రూపాయలు మంజూరు చేయించి కావలి మున్సిపాలిటీ రూపు రేఖలు, పారిశుద్ధ్యం లోను ముందుకు నడిపించడం విశేషం. అంతే కాకుండా తను" చిలకాల వాంఛ" కావలి ఇండస్ట్రియల్ కారిడార్‌గా అభివృద్ధి చెందే విధంగా కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. ఈ జన్మదిన సందర్భంగా కావలి నియోజకవర్గంలో ఒక పండుగ వాతావరణం నెలకొన్నని చెప్పుకోవచ్చు. ప్రజలు తండోపతండాలుగా వాడవాడలా, వార్డు, వార్డులో జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం, కావలి ప్రజల్లో సంతోషాన్ని నింపిందని అలాగే కావలి పట్టణ ప్రజల్లో ఎమ్మెల్యే కావ్యకి ఉన్న అభిమానాన్ని ఈ విధంగా చాటి చెప్పడం విశేషం.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవార అభిషేక మహోత్సవం





**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** వికాస్ ప్రజాహిత సేవా సమితి వారి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవార అభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 108 కొబ్బరి బోండాలు (నారికేళ జలముతో) శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేక మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ సీతారామ స్వామి వారి మందిరం బాలాజీ నగర్‌లో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం పంచామృత అభిషేక మహోత్సవం శ్రీబృందావనం శ్రీనివాస దీక్షితులు వైఖానస ఆగమ పండితులు వారిచే సీతారామ స్వామి వారి మందిరం నందు శుక్రవారం ఉదయం 8:30 మరకత గణపతికి, 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అభిషేకం జరిగింది. భక్తులు 108 కొబ్బరి బోండాలను భక్తి శ్రద్ధలతో తల మీద పెట్టుకొని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ గోవింద నామాలు చెబుతూ మంగళ వాయిద్యాలు మధ్య స్వామి వారికి కొబ్బరి బోండాలను సమర్పించడం జరిగింది. పాలు పెరుగు తేనె సుగంధ ద్రవ్యాలు కొబ్బరి బోండాలు స్వామివారికి సమర్పించుకొని వారి గోత్రనామాలతో అభిషేకం చేయించుకున్నారు. అభిషేకానికి విచ్చేసినటువంటి మహిళా భక్తులుకు శ్రీదేవి, భూదేవి అమ్మవారి పాదాల దగ్గర ఉంచిన చీరలను లక్కీ డిప్పు ద్వారా 13 మందికి అందజేశారు. ఉభయకర్తలగా 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి,జ్యోతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కర్తం ప్రతాప్‌రెడ్డి 14 డివిజన్ కార్పొరేటర్ వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యానంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ సత్యనంద ఆశ్రమం నందు శ్రీ తారకేశ్వర మహాదేవునికి రుద్రబిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లా రెడ్డి సుధాకర్ రెడ్డి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కొల్లారెడ్డి సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాల నుండి శ్రీ సత్యానంద ఆశ్రమంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ తారకేశ్వర మహాదేవునికి అభిషేకాలు నిర్వహించి సుమారు 1000 మందికి అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లారెడ్డి సునీల్‌రెడ్డి, హరిస్వామి పురుషోత్తం స్వామి ఇనమడుగు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవీకన్యాకా పరమేశ్వరి కోదండ రామాలయంలో శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ దోర్నాదుల సురేష్‌బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిశాలలో విద్యుద్దీపాలతో ఆశ్వరావిష్కరణ గావించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్తీకపున్నమి సందర్భంగా అమ్మవారిని సందర్శించుకోవడం అత్యంత పుణ్యమని ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం వాసవిమాత ఊంజలసేవకోసం ఉభయకర్తలు చిన్ని వెంకటేశ్వర్లు- అరుణ (యుఎస్‌ఏ)ల ఇంటివద్దనుండి ఉభయం బయలుదేరి బంగారుచీరలో అమ్మవారికి లలితాసహస్ర నామ పారాయణం, కొత్తం ఆభరణాలతో అమ్మవారిని అలంకరించడం చేశారు. అనంతరం ఊంజల్‌సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను లైబ్రేరియన్ శ్రీనివాసరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష చేతుల మీదుగా గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పుస్తక ప్రదర్శనలు ప్రారంభించారు. గ్రంథాలయంలోని పుస్తకాలలో విద్యార్థులు నిరుద్యోగులు ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పొందాలని సూచించారు. అలాగే విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి ఈనెల 20వ తేదీన ముగింపు సమావేశం రోజున బహుమతులు అందజేయడం జరుగుతుందని శ్రీనివాసరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వినాయక్ షేక్ షరీఫ్ ఎండి వాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజవోలులో ఘనంగా నక్షత్ర దీపోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసంలో త్రయోదశి పర్వదినం సందర్భంగా ఏఎస్ పేట మండలం రాజవోలు గ్రామంలోని శ్రీ కాశి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నక్షత్ర దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా హాజరై దీపాలను వెలిగించి నక్షత్ర దీపోత్సవాన్ని ఎంతో భక్తిపార్వశంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చిట్టమూరు వెంకటరెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టమూరు. ఈ సందర్భంగా వెంకట రెడ్డి మాట్లాడుతూ.. త్రయోదశి సందర్భంగా నక్షత్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించమని గ్రామంలో అందరూ సంతోషంగా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలిపారు ఈ కార్యక్రమానికి కొండా శ్రీనివాసులు రెడ్డి దంపతులు, తిక్కవరపు శ్యాంప్రసాద్ రెడ్డి దంపతులు ధూప దీప నైవేద్యాలకు కావలసిన ఏర్పాట్ల కు సహకారం అందించినట్లు తెలిపారు. అందరి సహకారంతో ఎంతో వైభవంగా స్వామివారి అమ్మవార్లకు పూజా కార్యక్రమం నిర్వహించామని కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామ ప్రజలకు ఆ మహాశివుని ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూజ నిర్వాహ పండితులు సుబ్రహ్మణ్యం స్వామి, గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మనోజ్ కుమార్, ముంగుమూరు వెంకట్ రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ దుర్గా భవాని సమేత అభయ లింగేశ్వర స్వామికి

# భక్తులచే కార్తీక పౌర్ణమి విశేష పూజలు





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని ఆర్టీసీ ట్రైనింగ్ కాలేజ్ ఎదురుగా అడవిలో శివాలయం అని పేరుగాంచిన శ్రీ దుర్గా భవాని సమేత అభయ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసంను పురస్కరించుకొని శ్రీ దుర్గాభవాని సమేత అభయ లింగేశ్వర స్వామివార్లకు విశేషంగా శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారికి ప్రాతః కాల మహాన్యాస పూర్వ రుద్రాభిషేకము, అమ్మవారికి లలిత కుంకుమార్చనలు అలాగే ఉదయం 9:10ని సమయంలో "501" ఆవుపాల కలశములతో వృషభ అర్చన, వృషభ అలంకారములచే నంది వాహనముతోటి భక్తులు అందరూ కూడా ఆవు పాల కలశములను శిరస్సున ధరించి స్వామివారికి వారి వారి స్వహస్తాలతో విరివిగా అభిషేకాదులు చేసుకున్నారు అనంతరం నిత్య అన్నదానం, అభిషేకంలో భాగంగా స్వామివారికి మహా నివేదన, నిత్య అన్నదానం అలాగే సాయంత్రం ప్రదోషకాలంలో సహస్ర దీపాలంకరణ సేవ, జ్వాలా తోరణం నిత్యాధి కార్యక్రమంలో జరుగుచున్నవి. అంతేకాదు ఈ కార్తీక మాసంలో నిత్యం ఇక్కడ అన్నదానం విశేషంగా జరుగుతుంది. 41రోజుల మండల దీక్షల స్వామివారికి ఇక్కడ పూజలు జరుగుతాయి. మాస శివరాత్రి నాడు స్వామివారికి విశేషంగా శివపార్వతుల కళ్యాణము నిత్యాది కార్యక్రమములు జరుగుతున్నాయి, అలాగే కొంతమంది భక్తులు విశేషంగా కోటి ఒత్తులతో దీపాలు వెలిగించి 'ఓం నమశ్శివాయ' అంటూ శివ నామస్మరణతో భక్తిశ్రద్ధలతో శ్రీ దుర్గాభవాని సమేత అభయలింగేశ్వర స్వామి వారికి కార్తీక పౌర్ణమి దీపాలు వెలిగించి, విశేషంగా ఈ దేవాలయంలో ఎవరికి వారు వారి స్వస్థలతో స్వామివారికి పాలాభిషేకములు చేస్తూ భక్తులు విరివిరిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అందరూ నైవేద్యములు, అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ మెంబర్లు, కొట్టే రామమూర్తి, బండి సీనయ్య, దిగిలం జగదీశ్వరరావు యాదవ్, శాగంరెడ్డి నాగిరెడ్డి, సాపలపల్లి చిరంజీవి ఆచారి, మేకల రవికుమార్, కొట్టే వెంకట సుమన్, కొమ్మూరు మునిశేఖరయ్య, ఆలయ ప్రధాన అర్చకులు సుమన్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# లైబ్రేరియన్‌లేని ఆత్మకూరు గ్రంధాలయం

**● 15 సంవత్సరాలుగా ఇన్‌చార్జ్‌తోనే..**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా గ్రంధాలయసంస్థ శాఖా గ్రంధాలయం ఒకటిన్నర దశాబ్దకాలంగా లైబ్రేరియన్ లేకుండానే ఇన్‌చార్జ్‌తోనే కొనసాగిస్తున్నారు. 2009లో ఇక్కడ లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న ఏ.గోవిందరెడ్డి రిటైర్ అయ్యారు. నాటినుండి ఓంకారం శ్రీనివాసరాజు అనే లైబ్రేరియన్ మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేటల్లో రెగ్యులర్ లైబ్రేరియన్‌గా, ఆత్మకూరు గ్రంధాలయ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. రెవిన్యూడి విజన్‌కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, వివిద శాఖల డివిజన్ కేంద్రంగా, మండల కేంద్రంగా కొనసాగుతున్న ఆత్మకూరులో గ్రంధాలయానికి గ్రంధబాంధాగారి లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిలువెత్తుసాక్ష్యంగా ఉంది. దశాబ్దాలతరబడి ఆత్మకూరు గ్రంధాలయానికి స్వంత భవనం లేకుండా అద్దెభవనం కొనసాగుతుండగా నాలుగేళ్ళక్రితం స్థానిక ఇందిరాగాంధీ మహిళామండలి భవనాన్ని ఆభవ నిర్వాహకులు గ్రంధాలయానికి అప్పగించారు. అయితే లైబ్రేరియన్ మాత్రం ఇన్‌చార్జ్‌గా శ్రీనివాసరాజును కొనసాగిస్తున్నారు. శ్రీనివాసరాజు విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుంటారు. కానీ ఆయనను ఆత్మకూరుకు బదిలీచేయాలని పలువురు కోరుతుండగా ఆత్మకూరు గ్రంధాలయం బిక్యాటగిరిలో ఉందంటున్నారు. డివిజన్ కేంద్రంగా అనేక కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటుపరంగా దాదాపు 30 విద్యాసంస్థలు, అదీగాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, గురుకుల తదితర ప్రత్యేక విద్యాసంస్థలుండగా ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏ క్యాటగిరిగా మార్చక పోవడం విశేషం. అదీగాక ఆత్మకూరు గ్రంధాలయంలో వేలకొద్ది అన్ని రకాలు పుస్తకాలున్నాయి. అన్నివర్గాలకు అవసరమైన అన్ని పుస్తకాలున్నాయి. జిల్లాలో దాదాపు 50శాతం లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అటు ప్రభుత్వం, ఇటు జిల్లా గ్రంధాలయసంస్థ లేదా ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆత్మకూరు గ్రంధాలయాన్ని ఏగ్రేడ్‌గా మార్చాలని, రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించేలా చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## పంట దెబ్బ తినడంపై నివేదికలు సిద్ధం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు రబీ సీజన్లో ముందుగా వేసిన పంటలు వానల కారణంగా ఉదయగిరి సబ్ డివిజన్‌లో గత మూడు రోజుల నుంచి తుఫాన్ ప్రభావం వలన వర్షాలు రావడం జరిగింది. ప్రస్తుతం సబ్ డివిజన్ పరిధిలో వరి, మినుము, శనగ పంటలు సాగులో ఉన్నవి. ఈ వర్ష ప్రభావం వలన మినుము, శనగ రైతులకు మేలు జరుగుతుంది. కోత దశలో ఉన్న వరి పంట తుఫాన్ ప్రభావం వలన నేలకు ఒరగడం జరిగింది. గ్రామ వ్యవసాయ సహాయకులను గ్రామాల్లో పర్యటించి నివేదికను తయారు చేయమని సూచించారు. ప్రాథమిక పంట నష్టం నివేదికను పై అధికారులకు తెలియపరచి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గ్రంధాలయంలో పుస్తకప్రదర్శన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 57వ జాతీయగ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవరోజైన శుక్రవారం ఆత్మకూరులోని శాఖా గ్రంధాలయంలో లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో పుస్తకప్రదర్శన ఏర్పాటు చేశారు. అధ్యాత్మికగ్రంధాలు, జీవితచరిత్రలు, బాలసాహిత్యం, జనరల్ నాలెడ్జ్, కంప్యూటర్, జనరల్‌సైన్స్, చారిత్ర్యక గ్రంధాలు తదితర పుస్తకాలను ప్రదర్శించారు. పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు అధికంగా పాల్గొని ఈ పుస్తకాలను పఠనంగావించారు. ఈ పుస్తక ప్రదర్శన వారాంతం వరకు నిర్వహిస్తామని లైబ్రేరియన్ శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వెస్ట్ ఎలిమెంటరీపాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.సీతాదేవి, లైబ్రరి రికార్డ్ అసిస్టెంట్ ఎల్.తనూజ, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం సిద్దు ఆధ్వర్యంలో బుడమగుంట కాలనీ, చెంచుగానిపాలెం, కరెంట్ ఆఫీస్, సెంటర్ ఎస్టీ కాలనీలో నివసిస్తున్న హరిజన, గిరిజన, పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం సిద్దు మాట్లాడుతూ.. పేదవారి ఆకలి తీర్చడమే వారు తెలిపారు. ఈ ఒక్క పేద ప్రజల కూడా ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో దాదాపు కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో వందల రోజులపాటు పాటు పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారి ఆకలి తీర్చడం తను నిత్యము అభ్యున్నత కోసం కృషి చేస్తుండడం విశేషం. ఈ కార్యక్రమంలో కండ్లగుంట మధుబాబు నాయుడు పాల్గొని మాట్లాడుతూ.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దేవరకొండ శ్రీను తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 2025-26 గ్రామీణ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ దారులు రామకృష్ణారెడ్డి, నాగరాజులు ప్రణాళిక చేయు విధానాలను ప్రజా ప్రతినిధులకు అధికారులకు వారు వివరించారు. జలదంకి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 2025-26 గ్రామీణ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలో సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ దారులు రామకృష్ణారెడ్డి, నాగరాజులు ప్రణాళికలు ఏ విధంగా చేయాలో ప్రొజెక్టర్ సాహాయంతో అందరికీ అర్థమయ్యే విధంగా వివరించారు.

## తుమ్మల ఇంట వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఇంట వధూవరులను శుక్రవారం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆశీర్వదించారు. ఇటీవల తుమ్మల చంద్రారెడ్డి-లక్ష్మీదేవిల కుమార్తె మణిచందన-మౌనీష్‌రెడ్డిల వివాహం రంగరంగ వైభవంగా నిర్వహించడం, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ప్రముఖులు హాజరైన విషయం విధితమే. కాగా శుక్రవారం మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తుమ్మల ఇంటికి విచ్చేసి వధూవరులు మణిచందన-మౌనీష్‌రెడ్డిలను ఆశీర్వదించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కుటుంబ సభ్యులతోపాటు తెలుగుయువత జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ బీర్సా ముండా జయంతి వేడుకలు

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం యాల్లాయపాలెం పంచాయతీలోని తేళ్ల మిట్ట గిరిజన కాలనీలో భగవాన్ భిర్స ముండా జయంతి వేడుకలు బీజేపీ గిరిజన మోర్చ నెల్లూరు జిల్లా అధ్యక్షులు చచ్చులా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు బీజేపీ కొడవలూరు మండలం అధ్యక్షులు మురళీ కిసాన్ మోర్చ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మాల్యాద్రి పాల్గొన్నారు. బీజేపీ గిరిజన మోర్చరాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. భగవాన్ బిరసా ముండా ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఖుంతీ జిల్లా ఉలిహతు గ్రామంలో 15.11.1875లో సుగుణా ముండా తల్లి కర్మీ హాటు ధంపతులకు జన్మించారని, ఆయన చిన్న వయస్సులోనే బ్రిటీష్ వారి దురాగతాలకు దోపిడీని అర్థం చేసుకొని గిరిజనులను ఏకం చేసి తిరుగుబాటు చేసి యుద్ధం చేయగా బ్రిటీష్ పాలకులు భీరసా ముండాతో పాటు ఆ ప్రాంతంలోని గిరిజన నాయకులను అరెస్టు చేసి జైలుకు పంపారు. భిర్సా ముండా వలన ప్రమాదం ఉందని గ్రహించిన బ్రిటీష్ పాలకులు 09.06.1900లో విష ప్రయోగం చేసి హత్య చేశారు. ఆయన చేసిన పోరాటాలకు భారత ప్రభుత్వం లోక్ సభలోని సెంట్రల్ హాలులో భర్సా ముండా ఫోటో ఏర్పాటు చేసి గౌరవించారు. మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆయన



జన్మదినాన్ని పురస్కరించుకొని జన జాతి గౌరవ్ దివస్‌గా ప్రకటించినారు. భారత దేశ చరిత్రలో గిరిజన మహిళను రాష్ట్రపతిగా ఎంపిక చేసి గిరిజనుల పట్ల ఆయన కున్న అభిమానాన్ని చాటుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నెల్లూరు జిల్లా కార్యదర్శి పొట్లూరి విజయ లక్ష్మి, దాసరి శరవణ, ఏలూరు బుజ్జాయ్య, కత్తి మణి స్థానిక కార్యకర్తలు మణికంఠ, సుబ్బారెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, వెంకటేశ్వర్లు, గిరిజన నాయకులు రవీంద్ర, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గిరిజన మహిళలకు చీరలు జాకెట్లు పురుషులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## నేడు ఎస్టీ కమిషన్ సభ్యులు శంకరనాయక్ పర్యటన



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 16వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో గిరిజనులు, గిరిజన సంఘాల నుంచి అర్జీలు స్వీకరించి, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశమవుతారు. ఉదయం 10.45 గంటలకు కొడవలూరు మండలం చంద్రశేఖరపురం గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకుని జిల్లా కలెక్టర్, ఎస్పీతో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడతారు.

## ఇంటింటికి జియో ట్యాగింగ్ సర్వే



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలిగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అదేశాలు ప్రకారం కలిగిరి సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి జియో ట్యాగింగ్ సర్వ్ చేస్తున్నట్లు సొసల్ వెల్ఫేర్ అసిస్టెంట్ మోహనకృష్ణ తెలిపారు. గతంలో వాలంటీర్స్ నిర్వహించేవారు ఇప్పుడు సచివాలయం సిబ్బందికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.

## పోలీసులు న్యాయం చేయడం లేదు : రైస్ మిల్ ఓనర్ అవేదన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తన రైస్‌మిల్‌తో సహా ఆక్వా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కబ్జా చేసేందుకు యత్నించి తనపై హత్యాయత్నానికి పాల్పడ్డ నిందితులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇందుకూరుపేట మండలం, ఆదెమ్మ సత్రంకు చెందిన మద్దినేని రవీంద్ర బాబు కోరారు. శుక్రవారం నెల్లూరులోని జర్నలిస్టు భవన్‌లో రవీంద్రబాబు విలేకరులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదెమ్మ సత్రంలో తనకు శ్రీ వెంకటేశ్వర రైస్‌మిల్‌తో సహా సవ్య ఆక్వా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఉందని పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా అదే ప్రాంతానికి చెందిన శ్రీధర్, సత్యం నాయుడు, కాసా మధు నాయుడు, రాజేష్, మౌర్య అనే వారు తన రైస్ మిల్లును, ఆక్వా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీన తాను రైస్ మిల్లులో పురుగుల మందు కొడుతుండగా పై వ్యక్తులు అడ్డుకుని తనపై దాడి చేయడంతోపాటు హత్యాయత్నానికి పాల్పడ్డారని వెల్లడించారు. ప్రాణ భయంతో తాను తప్పించుకుని ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లానన్నారు. తనపై హత్యాయత్నం చేసిన వ్యక్తులపై ఇప్పటి వరకూ పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం పోలీసులు స్పందించి వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తన ఆస్తులకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

## రామలింగేశ్వర దేవస్థానంలో కార్తీక పౌర్ణమి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి గ్రామంలో వెలసియున్న శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జానకి రామలింగేశ్వర స్వామివార్లకు సతీష్ శర్మ గంధం అభిషేకం, ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. కార్తీక మాసం పురస్కరించుకొని భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి పూలు, పండ్లు, కాయ కర్పూరాలు అందించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివ నామ స్మరణలతో ఆలయం మారుమోగింది. ఆలయ ప్రాంగణమంతా భక్తులు దీపాలు వెలిగించారు. దీపోత్సవంతో ఆలయం అంతా కళకళలాడింది. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించండి : ఎంపీడీఓ నగేష్ కుమారి

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో ఉన్న పంచాయతీల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీవో నగేష్ కుమారి కోరారు. మండల కేంద్రమైన విడవలూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. తొలిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలో ఉన్న పంచాయతీల పరిధిలో ఆర్థిక వనరులను గుర్తించి వాటి ద్వారా పంచాయతీల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. పంచాయతీ అభివృద్ధి చెందాలంటే సర్పంచులు వార్డు మెంబర్లు మరియు కార్యదర్శులు కలసి సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి



తుమ్మల లక్ష్మయ్య, వైస్ ఎంపీపీలు సౌందర్య, శ్రీనివాసులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీ మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్యర్యంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా అరుంధతి కాలనీ, గిరిజన కాలనీలోని సుమారు 100 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గనిపినేని నాగరాజు, గోచిపాతల సంజయ్, సయ్యద్ సుభాని, మాక, పోతల శీనయ్య, మహిళ నాయకురాలు ఎం.పార్వతి, వెంకటస్వామి, పుచ్చకాయల రమేష్, దేవరాల తిరుపతి, వీరంబొట్ల, షేక్ ఫయాజ్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామి కోనలో కార్తీక పౌర్ణమి వేడుకలు





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురలోపంచాయతీ నందు శ్రీ మూగ సిద్దేశ్వర కోనలో శుక్రవారం కార్తీక పౌర్ణమి కావడంతో కోనంత కార్తీక దీపాల వెలుగుల్లో నిండిపోయిన శ్రీ నవకోటి సిద్దేశ్వర స్వామి కోన, సిద్దేశ్వర స్వామి కమిటీ సభ్యులు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అందరికీ దర్శనం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకున్నామని, అదే విధంగా కోనకు వచ్చేటువంటి భక్త బృందానికి అందరికీ కూడా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయని కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ స్వామి వారు భక్తుల కోర్కెలు తీరుస్తాడని స్వామి తల పైన పుష్ప ముంచి పుష్ప మాత్రం జపిస్తే ఆ పుష్పం ఆశీర్వాద పాలంగా కింద్రాలుతుందినీ అక్కడ ఉన్నటు వంటి పూజారులు శ్రీ సిద్దేశ్వర స్వామి యొక్క కథలను చెబుతూ స్వామి యొక్క చరిత్ర భక్తులకు తెలిపారు.



## శివనామస్మరణతో

# మార్మోగిన కాశీవిశ్వేశ్వరాలయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరాలయం (శివాలయం)లో శుక్ర వారం కార్తీకపౌర్ణమి సందర్భంగా క్రిక్కిరి సిన భక్తులతో శివనామస్మరణతో మార్మో గింది. అత్యంత పవిత్రమైన కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ (శివయ్యస్వామి) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ గావించగా భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా శివనామస్మరణతో మార్మోగింది. ఆలయంలో మహిళాభక్తులు అధికంగా కార్తీకదీపాలు వెలిగించారు. సమీపంలోని చెరువులో కూడా మహిళాభక్తులు వందలాదిగా పాల్గొని కార్తీకదీపాలు వెలిగించారు. అమ్మవారిని, స్వామివారిని సందర్శించుకున్నారు. అత్యంత పవిత్ర కార్తీకమాసంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు జరుగుతున్న విషయం తెల్సిందేకాగా ప్రత్యేకంగా కార్తీకపౌర్ణమి మరింత ప్రాధాన్యత కలిగింది కావడంతో శివయ్యస్వామి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మహిళాభక్తులు శివలింగా కారపు ప్రతిమలుగా దీపాలతో ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో, చెరువులో వేలాది కార్తీకదీపాలు అత్యంత ఆకర్షిణీయంగా కానరావడంతో భక్తులు పులకించి పోయారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మేళ్ళచెరువు సంతోష్‌కుమార్‌స్వామి, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.





- సైకత శివలింగాలు ఏర్పాటు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు
- తుమ్మగుంటలో కార్తీకదీపం

# భక్తులతో తీరంలో సందడి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కార్తీక మాసంలో వచ్చిన పౌర్ణమి సందర్భంగా మండలంలోని రామతీర్థంలో వెలసిన శ్రీ కామాక్షితాయి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్ర వారం భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. తొలు త స్వామి అమ్మ వార్లను దర్శించుకున్న భక్తులు ఆలయ ఆవరణంలో కార్తీకదీపం వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే రామతీర్థం సముద్ర తీరానికి చేరుకున్న భక్తులు స్థానికంగా సముద్రంలో స్థానాలను ఆచరించి సైకత శివలిం గాలను, శూలాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. రాముడు సీత అన్వేషణలో భాగంగా ఈ ప్రాంతంలో నడయాడేదని చరిత్ర చెబుతుంది దీంతో ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా పిలుస్తుంటారు. ఇలాంటి ప్రసిద్ధ సముద్ర తీరం లో స్నానాలు ఆచరిస్తే పాపాలు పోతాయని నమ్మే భక్తులు అధిక సంఖ్యలో తరాలి వచ్చి స్నానాలను ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### తుమ్మగుంట లో కార్తీక దీపం

మండలంలోని తుమ్మగుంట అయ్య ప్ప క్షేత్రాలు ఆలయ నిర్వహకులు కార్తీక దీపాన్ని ఏర్పాటు చేశారు. అర్చకులు శాస్త్రోత్తంగా ఆలయ పైభాగానికి చేరుకొని ఆలయంపై కార్తీక దీపాన్ని వెలిగించి భక్తుల దర్శనార్థం ఉంచారు. ఈ దీపాన్ని తిలకిస్తే తమ పాపాలు పోతాయని నమ్మే భక్తులు దీపాన్ని తొలగించేందుకు భారీగా తరలివచ్చారు. వీరితోపాటు అయ్యప్ప మాల ధరించిన స్వాములు కూడా అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాన్ని తిలకించి తీర్థప్రసా దాలను స్వీకరించారు.

# గుండ్ర సతీష్ రెడ్డిని సత్కరించిన కంచి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం, మహిమలూరు గ్రామం లో మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, కేంద్ర రక్షణ శాఖ సలహాదారుడు గుండ్ర సతీష్‌రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి కలిసి శాలవతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి కంచి పరమేశ్వరరెడ్డి ఆత్మకూరు ప్రాంతంలో చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు గానుని ప్రత్యేకంగా అభి నందించి అక్కడకు విచ్చేసిన ప్రముఖులకు ముఖ్యంగా ఆత్మకూరు ప్రభు త్వ వైద్యశాలకు వచ్చే రోగులకు, వారి అటెండర్స్‌కు ఏర్పాటుచేసిన నిత్య అన్నదాన కార్యక్రమాం గురించి సుదీర్ఘంగా వివరించి కంచి పరమేశ్వర రెడ్డితో మహిమలూరులో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిని, శివాలయంలోని పరమేశ్వరుడిని, సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందుకున్నారు.

# అన్నదానం నిర్వహించిన మాలేపాటి




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయం నందు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు ఆ దేవాలయంలో ఉభయ దాతలుగా స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మాలేపాటి నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భిక్ష గావించారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం, దర్గామిట్టలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు కార్తీక మాసంకు సంబంధించి కార్తీక పౌర్ణమి సందర్భంగా తేదీ 15.11.2024న శుక్రవారం ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం జరిగింది. అనంతరం కేవీఎస్ చక్రధర్ బాబు, ఏపీ జెన్కో, కుటుంబ సమేతంగా ఆలయం విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. తదుపరి వేద పండితులు అర్చకులతో వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



